శ్రీమతే నారాయణాయ నమః

జై శ్రీమన్నారాయణ!

శ్రీమతే రామానుజాయ నమః

STATUE OF EQUALITY

## పరమహంస పరివ్రాజకులు
## శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి



# 69వ తిరునక్షత్ర మహోత్సవములు

**22-10-2025 నుండి 25-10-2025 వరకు**

భగవద్బంధువులకు శుభాహ్వానము

శ్రీమతే నారాయణాయ నమః

జై శ్రీమన్నారాయణ!

శ్రీమతే రామానుజాయ నమః

STATUE OF EQUALITY

మనందరినీ సృష్టించిన దైవం, మనం ఎలా జీవించాలో కూడా తెలుపుతూ శాస్త్రాన్ని ఇచ్చింది. మన బుద్ధితో శాస్త్రార్థాలు తెలుసుకోలేమని సాక్షాత్తు భగవంతుడే శాస్త్రపాణిగా ఆచార్య అవతారాన్ని ధరించాడు. "ఆచార్యస్తు స్వయం విష్ణుః" గురువు సాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడే... సంశయము లేదని శాస్త్రాలు తెలియచేశాయి.

ఉత్తమ గురువును ఆశ్రయిస్తే ఇహ పర సంపదలే కాక యోగులకు దుర్లభమైన విష్ణు పదాన్ని కూడా ఇవ్వగలరని " ప్రయచ్ఛతి గురుః ప్రీతో వైకుంఠం యోగి దుర్లభమ్ " అని మన గ్రంథాలు తెలియచేస్తున్నాయి.

జగదాచార్యులైన శ్రీరామానుజులు మొదలుకొని మన శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామివారి వరకు ఆ గరుపరంపర చరితలు వింటున్నాము. ఈ ఘోరకలిలో మనందరినీ ఉద్ధరించడానికి ఆ గురుపరంపర మూర్తీభవించి, ఆశ్వయుజ అమావాస్య చీకటి రాత్రికి దీపాల వెలుగులు నింపుతూ స్వాతీ నక్షత్రాన ఓ స్వాతిముత్యమై అవతరించి ప్రపంచ మంతా పర్యటిస్తూ లక్షలకొద్ది భక్తులను సమాజ సేవకులుగా అందించింది.

ఆ స్వాతిముత్యము అవతరించి, ఆరు దశాబ్దాలు నిండాయి. శ్రీవైష్ణవ సంప్రదాయ స్వాములలో 46 చాతుర్మాస్య వ్రతాలు చేసిన మహనీయులు మన శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామివారే...

శ్రీరామ పదపద్మభూషణులైన మన ఆచార్యులు నిర్వహించిన ఆధ్యాత్మిక, సామాజిక సేవలు మన భారత ప్రభుత్వం చేత వారిని "పద్మభూషణులు" గా సత్కరించాయి. అంతటి గొప్ప ఆచార్యుల తిరునక్షత్ర మహోత్సవాన్ని 22-10-2025 ఆరంభించి, వారి ఆరాధ్య దైవానికి 32వ సహస్ర కలశాభిషేకం 25-10-2025 వరకు మన శ్రీరామ నగరంలో 108 దివ్యక్షేత్రాల మధ్య సమతామూర్తి సాన్నిధ్యంలో వైభవంగా జరుపుకుందాం! రండి!

## కార్యక్రమ వివరములు

| | | |
|---|---|---|
| 22-10-2025 | ఉ॥ 8గం॥ | తీర్థగోష్ఠి, |
| | ఉ॥ 10గం॥ | **తిరునక్షత్ర మహోత్సవము, జీయర్ పురస్కార సభ** |
| | సా॥ 5గం॥ | కొమాండూరి రామాచార్యుల నిర్వహణలో 69 మంది ఎల్.ఎమ్.ఎ బాలగంధర్వులచే, 69 గీతాల సమాహార సమర్పణ. |
| | సా॥ 7 గం॥ | ఆలయ మర్యాదలు |
| 23-10-2025 | ఉ॥ 8గం॥ | తీర్థగోష్ఠి, |
| | ఉ॥ 10 గం॥ | ప్రజ్ఞా చిన్నారులచే అభినయం,జీవా వేదపాఠశాల విద్యార్థులచే మల్లకంబ ప్రదర్శన. నాట్యాచార్యులు ఘంటశాల పవన్ కుమార్ శిష్యబృందంచే నృత్య ప్రదర్శన. |
| | సా॥ 6గం॥ | ఆచార్య సేవ, సామూహిక సంకీర్తన |
| 24-10-2025 | ఉ॥ 8గం॥ | తీర్థగోష్ఠి, మంగళాశాసనము (జీయర్ సంస్థల నిర్వాహకులు, ఉభయదారులకు) |
| | సా॥ 6గం॥ | సహస్ర కలశాభిషేక మహోత్సవ అంకురారోపణ |
| 25-10-2025 | ఉ॥7.30 గం॥ | మంగళాశాసనము |
| | ఉ॥ 8గం॥ | మన ఆచార్యుల ఆరాధ్యదైవం శ్రీకోదండ రామచంద్రునికి **32వ సహస్ర కలశాభిషేక మహోత్సవము** |

శ్రీమతే నారాయణాయ నమః

జై శ్రీమన్నారాయణ!

శ్రీమతే రామానుజాయ నమః

STATUE OF EQUALITY

## పురస్కార గ్రహీత పరిచయం



పేరు : ఉత్పల సత్యనారాయణాచార్యులు (ద్వివేది)

తల్లి, తండ్రి : శేషమ్మ, ఉత్పల వేంకట నరసింహాచార్యులు అల్లూరు, గుంటూరు

పుట్టిన తేదీ : 01-08-1968

పుట్టిన గ్రామం : శ్రీరంగపురం, తెనాలి, గుంటూరు జిల్లా

ఉపనయనం : శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ పెద్దజీయర్ స్వామివారి వద్ద

వేదాధ్యయనం : శ్రీమన్నారాయణ వేద వేదాంగ విద్యాలయం, నడిగడ్డపాలెం

గురువులు : శ్రీమాన్ "వేదాచార్య" సలక్షణ వేదవిద్వాన్ ఉ.వే.ప్ర. గుడిమెళ్ళ నరసింహాచార్య స్వామి కృష్ణ యజుర్వేదం.
వేదోద్ధార, వేదనిధి, యజురాథర్వ వేదవిద్వాన్ శ్రీమాన్ బ్రహ్మశ్రీ వడ్లమాని శ్రీవేంకటేశ్వర అవధాని గారు, అథర్వ వేదము.

ఉద్యోగం : 1990 సం॥ నుండి 1991 సం॥ వరకు సింహాచల దేవస్థానం లో అథర్వ వేద పారాయణ.
1991 సం॥ ఆగష్టు నుండి టి.టి.డి ధర్మగిరి వేద పాఠశాలలో "అథర్వ వేద" అధ్యాపకులు.
వీరు 50 మంది కి పైగా అథర్వ వేద విద్యార్థులను తయారు చేశారు.

బిరుదులు : "వేదజ్యోతి" పురస్కారం మరియు టి.టి.డి. ఉత్తమ ఉద్యోగి గా పురస్కారం,



## "విద్వన్మణి" సత్కార గ్రహీత

పేరు : ఆచార్య పెన్న మధుసూదన్

జన్మభూమి : నార్కట్పల్లి, నల్లగొండ జిల్లా, జన్మకాలం 1967

విద్యాభ్యాసం : వేదాంత వర్ధినీ సంస్కృత కళాశాల, సికింద్రాబాద్ బి.ఎ న్యాయశాస్త్రం, యం.ఏ, యం.ఫిల్, పి.హెచ్.డి, గౌరవ డీలిట్, ఉస్మానియా విశ్వ విద్యాలయం

వృత్తి : మహారాష్ట్ర సంస్కృత విశ్వవిద్యాలయంలో 25 సం॥ లు అధ్యాపనం, కులపతిగా సేవ, ప్రస్తుతం సంస్కృత అకాడమీ డైరెక్టర్ గా బాధ్యతలు.

అభినివేశం : సంస్కృత కావ్య రచన, శాస్త్రపఠన, పాఠనాలు

రచనలు : మరాఠీ జ్ఞానేశ్వరి సంస్కృతానువాదం 9000 శ్లోకాలలో, కావ్య కంఠ చరితం 1000 శ్లోకాల కావ్యం. ప్రజ్ఞా చాక్షుషం 840 శ్లోకాల కావ్యం. చంద్రమౌళీశ్వర విజయం 900 శ్లోకాల కావ్యం, 20 లఘుకావ్య సంగ్రహం, శాండిల్య భక్తిసూత్ర వ్యాఖ్యాన సంపాదనం.

విశిష్ట సేవలు : మహారాష్ట్ర సంస్కృత విశ్వవిద్యాలయంలో కులపతిగా సేవ, AIOC నాగపూర్ Session local secretary, NAAC coordinator ఇత్యాది.

ఇతర రచనలు : యోగసారం, యోగసూత్రసారం, మధురాద్వైతసిద్ధి, మూడు రూపకాలు, 130 గ్రంథాల విశిష్ట సంపాదనం ఇత్యాది.

కొన్ని బిరురులు : సాహిత్య అకాడమీ పురస్కారం, వాచస్పతి, శాస్త్రి, శాస్త్రనిధి, యువ విపశ్చిత్, భారతీయ విద్యావిభూతి, యోగ రత్న, విశిష్ట పండిత, మహారాష్ట్ర ప్రభుత్వ కాళిదాస సాధనా పురస్కారం, గుజరాత్ ఉత్తమ పండిత పురస్కారం, శ్రీభాష్యం విజయసారథి పురస్కారం, ఇత్యాది.

శ్రీమతే నారాయణాయ నమ:

**జై శ్రీమన్నారాయణ!**

శ్రీమతే రామానుజాయ నమ:

STATUE OF EQUALITY

**"వేదో2ఖిలో ధర్మమూలమ్"** మానవజన్మను సార్థకం చేసుకోవడానికి ఆచరించవలసిన కర్తవ్యాలను ఆదేశించే ప్రమాణము వేదరాశి. దీనిని అపౌరుషేయ శబ్దరాశిగ ఋషులు, మునులు, ప్రసిద్ధులైన ఆచార్యులందరూ అంగీకరించారు. వేదాధ్యయన పరంపర అనాదిగ కొనసాగుతూ వస్తోంది వేదవ్యాసుల వారి కాలానికి 1131 శాఖలుగ ఉండే ఈ అలౌకిక శబ్దరాశి ప్రస్తుతం 10 శాఖలుగ మాత్రమే లభిస్తోంది. మిగిలిన శాఖలు చదువు కొనేవారు లేకపోవడం వల్ల లోపించి పోయాయి.

లభించే వేదభాగాన్నైనా అధ్యయనం చేసే పండితులను ప్రోత్సహిస్తూ రక్షించుకోవాలనే సంకల్పంతో జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ద్వారా **"జేయర్ అవార్డ్"** అనే పురస్కార ప్రదానము 1994లో ఆరంభమైంది. లభించే 10 శాఖలలో ఏదో ఒక శాఖను క్షుణ్ణంగా అధ్యయనం చేసి, దానితో పాటు ఏదైనా ఒక శాస్త్రాన్ని నేర్చి ప్రచార ప్రసారాలు చేసే ఒక పండితుణ్ణైన సత్కరించు కోవడం, అవకాశము లభిస్తే ఇద్దరినైనా సమ్మానించడం, ఈ కార్యక్రమ లక్ష్యం.

దీనిని మన ఆచార్యులైన శ్రీమద్ వేదమార్గ ప్రతిష్ఠాపనాచార్యులు. కీర్తిమూర్తులూ అపర రామానుజులు అయిన మన శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామివారి పేర దీపావళీ పర్వదినాన సమర్పించడం 1994వ సం॥ నుండి అనవాయితిగా వస్తోంది. ఇంతవరకు వివిధ వేద శాఖలలో కృతపరిశ్రములైన 33 మంది విద్వాంసులను జీయర్ పురస్కారముతో సత్కరించే భాగ్యాన్ని **'జెట్'** సంస్థ పొందింది. వారి వివరాలు సంక్షిప్తంగా ముందు పేజీలో పొందుపరిచాము.

**25-10-2025 ఉ॥ 8.00 గం॥ల నుండి**

**శ్రీ స్వామివారి ఆరాధ్యదైవమైన శ్రీ కోదండ రామచంద్రునికి**

# 32వ సహస్ర కలశాభిషేక పండుగ



వేదిక : జీవా ఆశ్రమం, శ్రీరామనగరం, ముచ్చింతల్, శంషాబాద్, రంగారెడ్డి జిల్లా

వివరములకు : 7901422022, 7382046888

chinnajeeyar.org | statueofequality.org